# రాష్ట్రపతికి రాచబాట

17 నుంచి 22 వరకూ




## బొల్లారానికి బోలెడు హంగులు బస ప్రదేశం వరకూ కొత్త రోడ్డు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 11, ప్రభాతవార్త : శీతాకాల విడిది కోసం ఈ నెల 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరంలోని బొల్లారం రాష్ట్రపతి నిలయానికి చేరుకోనున్నారని కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ఇందుకోసం మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో రానున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రాష్ట్రపతి రాక సందర్భంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగ నిర్వహించాలన్నారు. 17న రాష్ట్రపతి హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్తారని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జిల్లా అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరిగి వెళ్లే వరకు అప్రమత్తంగ ఉండాలన్నారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టులో జిల్లా అటవీశాఖ అధికారి ఆధ్వర్యంలో మంచి మొక్కలు, ప్లాంటేషన్ చేయటంతో పాటు రాష్ట్రపతి వెళ్లే సమయంలో రోడ్లకు ఇరువైపుల అందమైన మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్‌పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయిచాలని తూకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతికి సూచించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరికి సూచించారు. బొల్లారం రోడ్డు మార్గంలో రోడ్డు గుంతలను పూడ్చటం కానీ, కొత్త రోడ్డు వేయటం కానీ చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగ ఉండాలని,

మిగతా 2లో



ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులు

- హకీంపేట్ ఎయిర్‌పోర్టులో స్పెషల్ గార్డెనింగ్
- రోడ్లకు ఇరువైపుల అందమైన మొక్కలతో అలంకరణ
- అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లు
- నిరంతర విద్యుత్ సరఫరా
- అత్యవసరానికి జనరేటర్
- అందుబాటులో అగ్నిమాపక యంత్రం
- ఏర్పాట్లపై శాఖాధికారులకు కలెక్టర్ ఆదేశం

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్

వార్త



# విజయోత్సవాలు వద్దు

**మూడు దశల పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకూ కోడ్ కొనసాగుతుంది**

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్పి స్నేహ మెహ్రా స్పష్టీకరణ**

వికారాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చినా ర్యాలీలు, బైక్ శోభా యాత్రలు నిర్వహించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని చెప్పారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులతో విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు.. కోడ్ కొనసాగుతున్నంతకాలం ఈ ఆంక్షలను తప్పని సరిగా పాటించాల్సిందేనన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.



## అన్నపై తమ్ముడి విజయబావుటా

**నందిగామలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం**



నందిగామ, డిసెంబరు 12, ప్రభాతవార్త : నందిగామ పంచాయతీకి కొమ్ము బ్రదర్స్ మధ్య జరిగిన బిగ్ ఫైట్‌లో తమ్ముడే విజయకేతనం ఎగురవేశారు. అన్నతో హోరాహోరా తలబడి సర్పంచ్ కుర్చీని కొమ్ము కృష్ణ కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ బలపరిచిన కొమ్ము కృష్ణ బిఆర్ఎస్ మద్దతు తెలిపిన కొమ్ము వెంకటయ్యపై 949 ఓట్ల మెజార్టీతో ఆధిక్యతను చాటారు. దీంతో కొమ్ము కృష్ణ అనుచరులు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ప్రతిష్టాత్మకంగా మారిన ఈ ఎన్నికల్లో నువ్వా నేనా రీతిలో ఉత్కంఠ భరితంగా పోరు సాగింది.

సిఎం ఇలాకాలో

# కాంగ్రెస్ హవా

**అధిక స్థానాల్లో అధికార పార్టీ మద్దతుదారులకు పట్టం**



పోలింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కొడంగల్, డిసెంబరు 11 ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన మొదటి విడుత ఎన్నికల్లో కొడంగల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు.మండలంలో 25 గ్రామపంచాయతీలకు గాను టేకుల్‌కోడ్ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల ఏకగ్రీవంతో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడు చెట్టుకిందిరాజు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే. గురువారం జరిగిన 24 గ్రామ పంచాయతీ ఎన్నికలకు గాను మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కింపు చేపట్టారు.

ఇందులో అంగడిరైచూర్ గ్రామ సర్పంచ్‌గా కుమ్మరి సౌభాగ్యలక్ష్మి (కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి)గా ఎన్నికైయ్యారు. అలాగే అన్నారంలో బైండ్ల నర్సప్ప (కాంగ్రెస్) సంగాయపల్లి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు (స్వతంత్ర), చిన్ననందిగామ దత్తాత్రేయరావు (కాంగ్రెస్) హుస్సేన్‌పూర్ దొడ్ల అంజిలయ్య (కాంగ్రెస్) ఖజాఅహ్మద్‌పల్లి ల్యాగల అనురాధ(కాంగ్రెస్), పెద్దనందిగామ చెన్‌బసు (కాంగ్రెస్) ప్యాలమద్దీ యాసర్ మొహ్మద్ (స్వతంత్ర) ఇందనూర్ గడ్డం నర్సమ్మ (కాంగ్రెస్) కస్తూర్‌పల్లి లక్ష్మీణ్‌గౌడ్ (కాంగ్రెస్) పాటుమీదిపల్లి కవిత (కాంగ్రెస్), అప్పాయిపల్లి బొడ్రాయి వెంకటయ్య (కాంగ్రెస్) నాగారం పట్లోళ్ళ ప్రశాంతి (కాంగ్రెస్) పోశమ్మతండా ముడావత్ సునిత (కాంగ్రెస్) బోయపల్లి తండా రమేష్‌నాయక్ (కాంగ్రెస్) పల్గురాళ్ళ తండా మోత్యా నాయక్ (కాంగ్రెస్) ఉడిమేశ్వరం కుమ్మరి శ్రీనివాస్(కాంగ్రెస్) చిట్లపల్లి జ్యోతి (కాంగ్రెస్), బోనమ్మతండా కిష్టిభాయి (కాంగ్రెస్) అభ్యర్థులు విజయం సాధించారు. కాగా మండలంలోని రుద్రారం, హస్నాబాద్, రావులపల్లి, పర్సాపూర్ గ్రామాలకు సంభందించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది. ఫలితాలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# పంచాయతీ అంచనాలు పటాపంచలు

- షాద్‌నగర్‌లో అనుకున్నదొక్కటి అయినది ఒక్కటి
- ఎమ్మెల్యే సొంత గ్రామం వీర్లపల్లిలో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి ఓటమి
- బిఆర్ఎస్‌కూ తప్పని భంగపాటు
- ఊహించని రీతిలో పంచాయతీ ఫలితాలు
- నియోజకవర్గంలో 153 పంచాయతీలు
- 6 ఏకగ్రీవం(కాంగ్రెస్)
- పోటీలో 79 స్థానాలతో సరిపెట్టుకున్న కాంగ్రెస్
- 64 చోట్ల బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం
- 2 బిజెపి, 1 టిడిపి, 1 తటస్థం





షాద్‌నగర్‌లో విజేతల సంబరాలు

షాద్‌నగర్, డిసెంబరు 11, ప్రభాతవార్త: అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి.. బోల్తా కొట్టిందిలే బుల్బుల్ పిట్ట.. అన్న రీతిలో కోటి అంచనాలతో రంగంలోకి దిగి లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రచారాలు చేసుకున్న నాయకులు చివరి నిమిషంలో అంచనాలు తలకిందులై ఓటమిపాలయ్యారు.. ఏ అంచనాలు లేకుండా రంగంలోకి దిగి ఒక్కొక్క మెట్టు ముందుకు సాగుతూ వెళ్లిన నాయకులు గెలుపు వాకిట నిలిచి ఆశ్చర్యపరిచారు.. కొన్నిచోట్ల నువ్వా.. నేనా అన్న రీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ సాగగా.. మరికొన్నిచోట్ల నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య రసవత్తరంగా సాగిన ఈ ఎన్నికల ఆటలో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఒక్కోచోట ఒక్కొక్కరు బాగా వేశారు. ఒకరి కోటను మరొకరు బద్దలు కొట్టారు.
ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య సాగిన పోటీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామాల్లో పార్టీ ఆధిపత్యాన్ని చాటేందుకు ముందుకు నడవగా, బీఆర్ఎస్ తరఫున రెండు వర్గాల మధ్య పోరు కొనసాగింది. అంజయ్య యాదవ్ మద్దతుదారులు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మద్దతుదారులుగా ఒక్కోచోట ఇద్దరు రంగంలోకి దిగిన గ్రామాలు చాలా ఉన్నాయి. ఎవరికివారుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తూ ముందుకు సాగిన ఈ ఆటలో కొన్నిచోట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన సత్తా చాటగా, ఇంకొన్ని చోట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆదిపత్యాన్ని కనబరిచారు. అంజయ్య యాదవ్ తన స్వగ్రామంతో పాటు తన మద్దతుదారులను కొంతమందిని గెలిపించుకోగలిగాడు. ఇలా ఎవరి వ్యూహాల్లో వాళ్ళు అటు విజయాలను, అపజయాలను కూడా చవిచూశారు. లింగారెడ్డిగూడెంలో తెలుగుదేశం మద్ద తుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడం విశేషం. ఇక ఎమ్మెల్యే స్వగ్రామమైన నందిగామ మండలం వీర్లపల్లిలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మద్దతుదారు విజయం సాధించడం చర్చనీయాంశమైంది. పలుచోట్ల కాంగ్రెస్ బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య ఉత్కంఠభరితమైన కోరుకున్న సాగింది. కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్లలో ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో టాస్‌తో విజేతను నిర్ణయించాల్సి వచ్చింది. గెలుస్తారని ఊహించిన అభ్యర్థులు ఓడిపోవడం, ఊహించని అభ్యర్థులు గెలవడం చాలా చోట్ల కనిపించింది.

**అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే..**

చాలామంది అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికలకు మామూలుగా ఖర్చు చేయలేదు.. పలుచోట్ల కోటి రూపాయలు అంతకుమించి ఎన్నికల కోసం ఖర్చు చేశారు. కానీ ఫలితాలు మాత్రం వారికి భిన్నంగా రావడంతో ఉసురుమంటున్నారు. ప్రతిరోజు భోజనాలు, కానుకలు, మద్యం, డబ్బులు ఇలా అభ్యర్థులకు అలవాటు చేసి ఎవరికి వారుగా గ్రామాల్లో గత వారం పది రోజులుగా ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఎవరికి వారే తమ గెలుపుపై ధీమా పెట్టుకున్నారు. కానీ ప్రజలు మాత్రం తాము అనుకున్న అభ్యర్థినే గెలిపించి అంచనాలకు అందని తీర్పును ఇచ్చారు. అగ్ర నాయకులు వెళ్లి ప్రచారం చేసినా, డబ్బులు మద్యం వరదలై పారిన గెలుపు ముంగిట మాత్రం చాలా మంది బోల్తాపడ్డారు. ఏ అంచనాలు లేకుండా రంగంలోకి దిగిన వారు విజయం సాధించి వారిని ఆశ్చర్యంలో ముంచారు. ప్రస్తుతం విజయం సాధించిన అభ్యర్థులు ఆటపాటలు, ఊరేగింపులతో గ్రామాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది.

# ఫారూక్‌నగర్‌లో 88.66 శాతం పోలింగ్

రంగారెడ్డి, డిసెంబరు 12, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నూతన సర్పంచులు ఎంపికయ్యారు. మండలంలో 88.66 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. అదేవిధంగా పురుషులు మండలంలో 25396 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మహిళలు 25,704 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ట్రాన్స్ జెండర్స్ నలుగురు, మొత్తం మొత్తం 51,104 ఓట్లు ఉండగా ఇందులో 45 వేల 308 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 88.66 శాతం కోట్లు పోలయ్యాయి.

**నూతన సర్పంచులు వీరే....**

అన్నారం గ్రామ సర్పంచ్ గా లావణ్య, ఉప్పరిగడ్డ సర్పంచుగా చందు నాయక్, రంగంపల్లి గ్రామ సర్పంచ్ గా, కృష్ణవేణి, వెంకన్నగూడ సర్పంచ్ గా శకుంతల, రామేశ్వరం సర్పంచ్ గా మల్లేష్, కొండన్నగూడ సర్పంచ్ గా అనురాధ, పీర్లగూడ సర్పంచ్ గా షమీం బేగం, రాసు మల్ల గూడ సర్పంచ్ గా శివరాములు, గట్లవెల్లి సర్పంచ్ గా చక్కని శివకుమార్ యాదవ్, ఎలుకట గ్రామ సర్పంచ్ గా వాకిటి నవకిరిని, లింగారెడ్డి గూడా ఎంసీ రాజు, కడియాల కుంట తండా సర్పంచ్ గా రాజు నాయక్, దూసకల్ సర్పంచ్ గా జ్యోతి మహి, వెలిజెర్ల గ్రామ సర్పంచ్ గా బాబు నాయక్, భీమారం సర్పంచ్ గా గీత, రాయికల్ సర్పంచ్ గా జ్యోతి, విట్యాల గ్రామ సర్పంచ్ గా వెంకటయ్య, మొగలిగిద్ద సర్పంచ్ గా కృష్ణ, హాజిపల్లి సర్పంచ్ గా కుమార్, దేవుని బండ తండా సర్పంచ్ గా శ్రీను నాయక్, శేరిగూడ గ్రామ సర్పంచ్ గా శారద, కంసాన్ పల్లి గ్రామ సర్పంచుగా గీత, దేవునిపల్లి సర్పంచ్ గా లలిత, రంగంపల్లి సర్పంచ్ గా కృష్ణవేణి, చింతగూడ సర్పంచ్ గా నరేష్, కమ్మదనం గ్రామ సర్పంచ్ గా లత కిరణ్, మధురాపురం సర్పంచ్ శివారెడ్డి, నాగులపల్లి సర్పంచ్ రాధిక, నేరెళ్ల చెరువు సర్పంచ్ భూపాల్ యాదవ్, కాశిరెడ్డి గూడ సర్పంచ్ లింగం, బుచిగూడ గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్, చించోడు గ్రామ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, చౌలపల్లి సర్పంచ్ జంగయ్య, దొంతికుంట తండా సర్పంచ్ రవి నాయక్, కందివనం సర్పంచ్ జముని అమ్రూ నాయక్, కుందేలు కుంట తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మొండోరి రాయి తండా సర్పంచ్ తేజీయ నాయక్, పులిచెర్లకుంట తండా రాజు నాయక్, వెంకట్ రెడ్డి పల్లి సర్పంచ్ రమేష్, బూర్గుల సర్పంచ్ గా రాజ్ గోపాల్ రెడ్డి, పెద్ద చిలకమర్రి సర్పంచ్ గా రవీందర్ రెడ్డి, చిన్నచిలకమర్రి సర్పంచ్ గా యాదగిరి ఎంపికయ్యారు.

## పంచాయతీ పోరుకు ఖండాంతరాలు తరలివచ్చిన యువత

రంగారెడ్డి, (శంషాబాద్), డిసెంబరు 11, ప్రభాతవార్త: తొలి విడత స్థానిక సంస్థల పంచాయతీ పోరుకు యువత ఖండాంతరాల నుంచి తరలివచ్చారు. ఆస్ట్రేలియా, యూకే, కజకిస్తాన్ తోపాటు దేశంలోని కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వైద్య నిపుణులు, వైద్య విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు పూణే, బెంగళూరు, బాంబే, నోయిడా తదితర ప్రాంతాల నుంచి యువత తమ ఓటు హక్కు వినియోగించేందుకు ఉత్సాహంగా రావడం జరిగింది. ఒకరోజు ముందుగానే తమ తమ స్వస్థలాలకు చేరుకున్నారు. గురువారం జరిగిన శంషాబాద్ మండలంలోని ఆయా పంచాయితీలలో తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. యూకే నుంచి వంశీ, ఆస్ట్రేలియా నుంచి ఆసాద్ మండలంలోని తమ సంస్థలను చేరుకొని ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. వైద్య విద్యార్థులు నీతూ, చందన, శిరీష, విష్ణు చైతన్య, రఘు వీర్ ప్రసాద్, మని మోహన్ ఓటు వేశారు. వృద్ధులు వికలాంగులు సైతం ఉత్సాహంగా తమ తమ కుటుంబీకుల ద్వారా వీల్ చైర్లపై వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. నరుకులలో భాజపా రాష్ట్ర నాయకులు బుగ్గ వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# బతికి వస్తాం అనుకోలేదు

**-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముందే దారుణంగా కొట్టారు**
**-బంగారు గొలుసు, ఫోన్లు లాగేసుకున్నారు**
**-తాముా దాడులకు తెగబడితే పరిస్థితి వేరే విధంగా ఉంటుంది**
**-బిఆర్ఎస్ నాయకుడు దినేష్ సాగర్ ఆగ్రహం**

షాద్‌నగర్, డిసెంబరు 11, ప్రభాతవార్త: పార్టీ కోసం సేవ చేశాం.. మాజీ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేశాం.. అయినా మమ్ములను మనుషుల కింద కూడా లెక్క చేయలేదు. మెడలో బంగారు గొలుసు లాక్కొని, చేతిలో సెల్ఫోన్‌లు గుంజుకొని ఇష్టా రాజ్యాంగ కొట్టారు. తమ అహంకారాన్ని బయటపెట్టారు. అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి వర్గం నాయకులు దినేష్ సాగర్, కాట సుధీర్, మధుసూదన్ రెడ్డి తదితర నేతలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌పై, ఆయన కుమారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే వర్గీయులు సొంత పార్టీ కార్యకర్తలు అయిన తమపై దాడి చేయడం దారుణం అన్నారు. దినేష్ సాగర్ మాట్లాడుతూ తన మిత్రుడైన ప్రవీణ్ ఎన్నికల్లో పోటీ చేసిన నేపథ్యంలో అతడిని పలకరించేందుకు రాత్రి 8 గంటల సమయంలో వెళుతుండగా.. సుమారు 200 మంది వాహనాన్ని ఆపి తమపై దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారులు రవీందర్ యాదవ్, మురళి యాదవ్ కూడా ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ తమపై దాడికి పాల్పడ్డారన్నారు. తాము ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వాహనంలో వెళితే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి డబ్బుల పంపిణీ కోసమే తమను పంపాడని పోలీసుల ముందు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కళ్ళముందే తమను దారుణంగా కొట్టారని తెలిపారు. నవీన్ రెడ్డి వైపు ఉండడమే తమపై దాడికి కారణమని వారు వెల్లడించారు. దాడులు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదయిందని వెల్లడించారు. గ్రామంలో రాత్రి జరిగిన సంఘటనలో బతికి బట్ట కడతామని అనుకోలేదని అంత దారుణంగా కొట్టారని వాపోయారు. తాము కూడా దాడులకు తెగబడితే వారి పరిస్థితి ఏమవుతుందో అర్థం అవుతుందని హెచ్చరించారు. సమావేశంలో నేతలు శివా చారి, గోపాల చారి, జాన్సన్, మహేష్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



**ఎల్లనమోని బ్రదర్స్‌పై కేసు..!**

ఎక్లాస్ ఖాన్ పేటలో బుధవారం రాత్రి జరిగిన దాడి ఘటన నేపథ్యంలో బాధితుడు దినేష్ సాగర్ ఫిర్యాదు మేరకు మాజీ ఎంపిపి రవి యాదవ్ మరో యువ నాయకుడు వై.మురళి యాదవ్‌పై కిషంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

# భళా ధీరావత్

**సౌత్ ఏషియన్ పారా త్రోబాల్‌లో భారత్‌కు సిల్వర్ మెడల్ ఇండియన్ కెప్టెన్‌గా ధీరావత్ మహేశ్‌నాయక్**




శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 11, ప్రభాతవార్త : ఈ నెల 6వ తేదీ నుంచి 9వరకు శ్రీలంకలో జరిగిన సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ ఛాంఫియన్‌షిప్ పోటీల్లో భారత్‌కు సిల్వర్ మెడల్‌ను కెప్టెన్ దివ్యాంగ క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌నాయక్ (లింగాపూర్‌తండ) జట్టు సాధించి పెట్టారు. గురువారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండాకు చెందిన అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌నాయక్ పోటీల్లో పాల్గొని స్వగ్రామానికి విచ్చేసి ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ పోటీలలో భారతదేశానికి కెప్టెన్‌గా ఎన్నుకోవటం జరిగిందని, నా నాయకత్వంలో ఈ పోటీల్లో భారతదేశం తరపున పాల్గొని బంగ్లాదేశ్, నేపాల్, ఇండోనేషియా, పాకిస్తాన్ జట్లను ఓడించినట్లు ఇక ఫైనల్‌లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఓడినట్లు తెలిపారు. మొదటి స్థానంలో శ్రీలంక, రెండవ స్థానంలో భారతదేశం, మూడవ స్థానంలో బంగ్లాదేశ్‌లు నిలిచి ఈ టోర్నిని ముగించినట్లు తెలిపారు. ఈ పోటీలను 6న శ్రీలంకలోనే రత్నాపుర గవర్నర్ ప్రారంభించారని, 9న ముగింపు కార్యక్రమంలో విజేతలకు పథకాలను వరల్డ్ పారా త్రోబాల్ ఫెడరేషన్ ప్రసిడెంట్ నీలిమ రావత్ అందజేసినట్లు కెప్టెన్ ధీరావత్ మహేశ్‌నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జనరల్ సెక్రటరీ అల్బర్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నట్లు వివరించారు. ఫైనల్‌కు చేరి రెండవస్థానంలో నిలిచినట్లు భారత్‌కు సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.అయితే తాను శ్రీలంకలో జరిగిన పోటీలకు వెళ్లటానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి తరపున జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా చేయూతనందించారని కెప్టెన్ దివ్యాంగ క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌నాయక్ వారు దన్యవాదాలు తెలియజేశారు.

## ఓటమిని జీర్ణించుకోలేక ఆత్మాహత్యాయత్నం

కొడంగల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక అభ్యర్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని ఖాజా అహ్మద్‌పల్లిలో చోటుచేసకుంది.సంఘటనకు సంభందించి గ్రామస్థుల కథనం మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్ స్థానానికి తెలుగు లక్ష్మీ పోటీ చేసింది.గురువారం మధ్యాహ్నం జరిగిన ఓట్ల లెక్కింపులో అమె ఓటమి చెందింది. ఓటమిని జీర్ణించుకోని లక్ష్మీ మనస్థాపంతో పురుగల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అమెను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిఐ రాజు వర్మ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సిఐ రాజు వర్మ అన్నారు. పోచారం సర్కిల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో ఫ్రాడ్ కా పుల్‌స్టాప్ సైబర్ క్రైమ్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనురాగ్ యూనివర్శిటీ ఏ బ్లాక్ సెమినార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, సిఐ రాజు వర్మ, ఎస్సై జి. బాస్కర్ రెడ్డిలు పాల్గొని పలు అంశాలపై వివరించారు. సీఐ రాజు వర్మ మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు పేరిట మోసగాళ్లు ఎలా వ్యక్తులను భయపెట్టించి డబ్బులు దోచుకుంటారో వాస్తవ ఉదహరణతో వివరించారు. రెండవ ఘటనగా అనధికారిక అన్‌లైన్ లోన్‌యాప్‌ల ద్వారా ప్రజలను ఎలా ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టుతారో వివరించారు. మూడవ ఘటనలో సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరిట యువతను ఎలా మోసగాళ్లు ఎలా వలలో వేసుకుంటారో వివరించారు. విద్యార్థులు వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియా డిపిలుగా పెట్టకూడదని అలా చేస్తే వేధింపులు ఇతర సైబర్‌ముప్పులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఐ జి. బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న వివిధ యాప్‌ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా రుణాలు, వ్యక్తిగత డేటా ఇతర సేవలకు ఉపయోగించే అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసేటప్పుడు ప్రభుత్వ అనుమతితో ఉన్నవో లేదా నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అప్రమత్తత, ఆన్‌లైన్ మోసాల గుర్తింపు, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సి. మల్లేశ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. చిన్న శ్రీనివాస్‌రావు, ఆడ్మిషన్స్ డైరక్టర్ మహీపతి శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ ట్రైనీలు సౌరభ్, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.



అనురాగ్ యూనివర్శిటీలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు కల్పించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్ సిఐ రాజు వర్మతో విద్యార్థులు.


పోచారం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన కట్టడాలను జేసీబీ యంత్రసహాయంతో తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

## అక్రమకట్టడాలు కూల్చివేత

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** పోచారం సర్కిల్ లోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 35లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను గురువారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. పోచారం గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 35లో ఇటీవల కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. మరి కొందరు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టగా రెవెన్యూ అధికారులు జేసీబీ యంత్రసహాయంతో అక్రమాలను తొలగించారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.


ఏకగ్రీవ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

## గ్రామాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**ఏకగ్రీవ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం**

**కుల్కచర్ల, డిసెంబరు 11, ప్రభాతవార్త:** వెనుక పడ్డ గ్రామాలను అభివృద్ధి చేయాడమే ప్రభుత్వ లక్ష్యంమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ మద్దతుదారులను ఏకగ్రీవ సర్పంచ్‌లుగా ఎన్నుకుంటున్నారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. తిర్మలాపూర్ సర్పంచ్ వార్ల మాధవి రవిగౌడ్, బోట్యానాయక్ తాండ, సర్పంచ్ సంతోష్, ఎత్తుకాల్వతాండ సర్పంచ్ సీతరామ్ నాయక్, ఏకగ్రీవం కావడంతో గురువారం డిసిసి జిల్లా పాధ్యక్షులు భీంరెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ సిఎసిఎస్ ఛైర్మన్ కనకం మెగులయ్య ఆధ్వర్యంలో సర్పంచ్, మరియు వార్డు సభ్యులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో చాలా గ్రామ పంచాయితీలు ఏకగ్రీవంకావడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పాలనుకు నిదర్శనమని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ జిపికి రూ. 20 లక్షల నిధులను మంజురు చేస్తామని స్పష్టం చేశారు. ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే ముందంజలో ఉన్నారన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అధికార పక్షంతోనే అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పాంబండ ఆలయ ఛైర్మన్ కొట్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నేనవత్ కవిత రాజును సన్మానిస్తున్న నేతలు

## నేనవత్ కవిత రాజు ఏకగ్రీవం

**సన్మానించిన తాండ నాయకులు**

**కుల్కచర్ల ,డిసెంబర్ 11, ప్రభాతవార్త:** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాడమే తమ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నేనవత్ కవిత రాజునాయక్ అన్నారు. దాశ్యనాయక్ తాండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తాండ ప్రజలు అంతా కలిసి నేనవత్ కవిత రాజు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ నేనవత్ కవిత రాజు నాయక్‌ను మరియు వార్డు సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజాసేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలే లేవని అన్నారు. తాండ ప్రజల సంక్షేమానికి నిరంతం కృషి చేస్తామని అన్నారు.

## పెట్రోల్ బంక్ మేనేజర్‌కి టోకరా !

**సిఐ పేరుతో రూ.20 వేలు వసూలు**




**కీసర, డిసెంబరు11, ప్రభాతవార్త:** పోలీసుల పేరు చెప్పి పెట్రోల్ బంక్ మేనేజర్‌కి టోకరా వేసిన సంఘటన గురువారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం బోగారం గ్రామంలోని పెట్రోల్ బంక్ యజమాని హనుమంత్‌కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి నేను కీసర సిఐని అని ఫోన్ చేసి ఆన్‌లైన్‌లో డబ్బులు కావాలని నగదు బంక్ వద్దకు పంపిస్తానని చెప్పి డబ్బులు వేయించుకున్నారన్నారు. ఇందంతా నిజమే అని నమ్మిన హనుమంత్ వాట్సాఫ్‌లో ప్రొఫైల్ ఫోటో, ట్రూకాలర్‌లో సిఐగా రావడంతో మోసగాడు పంపిన స్కానర్‌కి రూ.20 వేలు పంపాడన్నారు. సాయంత్రం వరకు పెట్రోల్ బంక్‌కి డబ్బులు పంపక పోవడంతో తాను మోసపోయానని గ్రహించి కీసర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బుడ్డ కృష్ణపై ఇనుప ముక్కతో దాడి

**వ్యక్తిపై కేసు నమోదు**

**ధారూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన బుడ్డ కృష్ణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ప్రచారం చేసి దేరా వేసిన వద్దకు మధ్యాహ్న భోజనం కోసం వచ్చాడు. అదే గ్రామానికి చెందిన గూడెం శ్రీనివాస్ రెడ్డి బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డాడని తెలిపారు. అక్కడే ఉన్న ఓ చిన్న ఇనుప ముక్కతో ముఖంపై కొట్టడంతో బుడ్డ కృష్ణకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు బుడ్డ కృష్ణ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు.


గాయపడిన కృష్ణ

# వెలిజర్ల గ్రామ సర్పంచ్‌గా బాబు నాయక్

**..750 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు**

**..అన్ని పార్టీల నాయకుల మద్దతుతో ఆర్చ్. బాబు నాయక్ సంచలన విజయం**

**..షాద్ నగర్ నియోజక వర్గంలోనే అత్యంత భారీ మెజార్టీ**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో 750 ఓట్ల భారీ మెజార్టీతో రాత్లావత్ బాబు నాయక్ భారీ విజయం సాధించారు. నియోజకవర్గం లోని అత్యంత భారీ మెజార్టీగా బాబు నాయక్ ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ఎక్కువ ఓట్లతో గెలుపొందారు. బాబు నాయక్ గెలుపు కోసం తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, బీఎస్పీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయన వెంట ఉండి మరి బాబు నాయక్ ను గెలిపించడం ఈ గెలుపులో విశేషం. గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పాతావ దాస్య నాయక్ పై 750 ఓట్ల మెజార్టీ విజయం సాధించడంతో సంచలనం కలిగిస్తుంది. వెలిజర్ల గ్రామంలో ఎన్నికలు ఈసారి సరికొత్తగా కొనసాగాయి. ఎవరు అవునన్నా కాదన్నా ఆయా పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా బయటికి వచ్చి మరి బాబు నాయక్ ను బలపరిచి మద్దతు తెలియజేసి ఎన్నికల్లో అండగా నిలబడడంతో 750 ఓట్ల భారీ మెజార్టీ లభించింది. వెలిజర్ల గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఈ ఎన్నికల సందర్భంగా 750 మెజార్టీ

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ దే హవా..

**కొత్తూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త;** గురువారం జరిగిన స్థానిక ఎన్నికల్లో కొత్తూరు మండలంలో 12 గ్రామ పంచాయతీలలో, ఏడు గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా మూడు స్థానాలు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా రెండు స్థానాలు ఇండిపెండెంట్ స్థానాలు గెలుపొందారు.

కొత్తూరు మండలంలో 12 గ్రామపంచాయతీలలో గెలుపొందిన సర్పంచులు మక్తగూడ శ్రీరాములు 186 ఓట్ల మెజారిటీతో విజయం, గూడూరు దయానంద్ గుప్తా 32 ఓట్ల మెజారిటీతో విజయం , మల్లాపూర్ చిట్టిడి నరసింహ రెడ్డి 45 ఓట్ల మెజారిటీతో విజయం, మల్లాపూర్ తండా అంగోతు మీనాక్షి దశరథ్ నాయక్, 115 ఓట్ల మెజారిటీతో విజయం, ఇన్ముల్ నర్వ సర్పంచ్ అభర్తి లలిత గోపాల్ నాయక్ 500 ఓట్ల మెజారిటీతో విజయం, పెంజర్ల ఏరోళ్ల జగన్ 8 ఓట్ల మెజార్టీతో విజయం ఎస్ బి పల్లి సుమిత్ర మల్లారెడ్డి 185 మెజార్టీతో విజయం, సిద్దాపూర్ బాసు నాయక్ 314 ఓట్ల మెజారిటీతో విజయం, కోడిచర్ల తండా కొర్ర లక్ష్మీ ్మ విష్ణు నాయక్ 29 ఓట్ల మెజారిటీ తో విజయం, వైయం తండ గోవింద్ నాయక్ 42 ఓట్ల మెజారిటీతో విజయం, తీగాపూర్ జయప్రద జగన్ మోహన్ రెడ్డి 6 ఓట్ల మెజారిటీతో విజయం, కోడిచర్ల దయ్యాల నరసమ్మ 226 ఓట్ల మెజారిటీతో విజయం, శేరిగూడ భద్రాయపల్లిమల్ రెడ్డి సుమిత్ర 185 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# దుద్యాల్ మండలంలో సర్పంచ్ విజేతలు వీరే..

**దుద్యాల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 18 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 15 మంది. (రెబల్ అభ్యర్థులు, ఏకగ్రీవ అభ్యర్థులతో కలిపి). బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 4గురు.. ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి..1. గ్రామం: సంగాయిపల్లి..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. వెంకట్ రెడ్డి..ఏకగ్రీవం.2. గ్రామం: సాగరం తండా..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. నరేష్ రాథోడ్..ఏకగ్రీవం.3. గ్రామం: హకీంపేట్..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. రవీంద్ర నరసింహ రెడ్డి.4. గ్రామం: లగచర్ల..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. వెంకట రాములు గౌడ్.5. గ్రామం: ఆలేడ్..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. అన్నపూర్ణ.6. గ్రామం: రోటి బండ తండా..బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి..ముడావత్ రుక్కమ్మ.7. గ్రామం: కుదురుమళ్ళ..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి..లాలప్ప.8. గ్రామం: వాల్యా నాయక్ తాండ..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. దేవీబాయి.9. గ్రామం: ఎక్క చెరువు తండా..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి..హన్యా నాయక్.10. గ్రామం: గౌరారం..కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి..కిష్టి బాయి..11. గ్రామం: సత్తార్ కుంట తండా..బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి..మూడావత్ పూజ బాయి. 12. గ్రామం: నాజ్ ఖాన్ పల్లి..బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి..క్యాసగారి సుజాత.13. గ్రామం: ఈర్లపల్లి..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి..పిట్ల మొగులయ్య.14. గ్రామం:సంత్రకుంట తండా..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. మాణిక్య నాయక్.15. గ్రామం: అల్లిఖాన్ పల్లి..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. మ్యాకల కథలయ్య.16. గ్రామం: చిల్ముల్ మైలారం..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి.. బాలప్ప.17. గ్రామం: అంసాన్ పల్లి..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి..జెల్ల పుష్పమ్మ.18. గ్రామం: పోలేపల్లి..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి..జింకలి చంద్రయ్య యాదవ్.19. గ్రామం: దుద్యాల్.. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి..తుడుం సంగీత వాణి

## ఎన్ఎస్‌యుఐ నేతపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, డిసెంబరు 11, ప్రభాతవార్త :** స్నేహం ముసుగులో ఆర్థిక మోసానికి పాల్పడిన ఎన్ఎస్‌యూఐ నేతపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్ ప్రాంతంలో నివసించే శాలిని అనే మహిళ తన స్నేహితుడైన శాంతన్ ద్వారా గతేడాది డిసెంబరులో ఒక వ్యక్తినికలిసి వ్యాపార నిమిత్తం పెట్టుబడి పెట్టింది. పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి రాబట్టేందుకు మధ్యవర్తిగా ఎన్ఎస్‌యూఐ నేత సామ్రాట్‌ను సంప్రదించింది. ఈ క్రమంలోనే శాలినికి, సామ్రాట్‌కు మధ్య స్నేహం పెరిగింది. దీంతో సామ్రాట్ పెట్టుబడి పేరుతో ఆమె వద్ద నుంచి దాదాపు 22 తులాల బంగారు ఆభరణాలు తీసుకొన్నాడు. వాటిని తిరిగి ఇవ్వ కుండా ఆమెను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీనికితోడు తనకు రాజకీయ నాయకులతో పరిచయం ఉందని బెదిరింపులకు దిగాడు. బంగారం ఇవ్వనని, చంపేస్తానంటూ బెదిరించాడు. దీంతో శాలిని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన నల్లపోచమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 11, ప్రభాతవార్త :** గాయత్రినగర్ డివిజన్ శ్రీ వివేకానంద్‌నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 11లో ఉన్న నల్ల పోచమ్మ తల్లి ఆలయ 11వ వార్షికోత్సవం వైభవంగా సాగుతోంది. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆలయ కమిటీ ఛైర్మన్ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కాయితి యాదవ రెడ్డి ఆధ్వర్యంలో అభిషేకం, మహా చండీయాగం, మహా పూర్ణాహుతి అత్యంత ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణకు కాలనీ వాసులు, అమ్మవారి భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఉత్సవ వేడుకల్లో ఆలయ కమిటీ సెక్రటరీ పిల్లి తిరుపతి, దేవరింటి మస్తాన్‌రెడ్డి, చిక్కాల ఆంజనేయులు, కోటిచుక్కల శ్రీనివాస్, సిరికి శ్రీనివాస్, చప్పిడి శ్రీను, చిక్కాల ప్రభాకర్, బొంత రవి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మెకానిక్ శ్రీనివాస్‌తో పాటు కాలనీ వాసులు భారీగా పాల్గొన్నారు.

## మణికొండలో 4 వార్డులు ఏర్పాటు చేయాలి




**నార్సింగి, డిసెంబరు 11 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధి లోని జనాభా ప్రకారం 4.వార్డులను ఏర్పాటు చేయాలని, ఈ విషయంపై అధికారులు మరోసారి కసరత్తు చేయాలని బిఆర్ఎస్ నాయకులు గ్రేటర్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. అధికారులు వారుడ్ల పునర్విభజనపై ప్రజల అభిప్రాయం సేకరించేందుకు అవకాశం కల్పించారు. దీంతో బిఆర్ఎస్ నాయకులు తమ అభిప్రాయాలను అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ పాదర్శకత అనేది ప్రజాస్వామ్య పాలనకు అత్యవసరమని, ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా, ఏకపక్షంగా, అశాస్త్రీయంగా కొత్త వార్డులను ఏర్పాటు చేశారని తెలిపారు. మున్సిపాలిటీగా ఉండగా ఐదేళ్ల కాలంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, మరో టర్మ్ అవకాశం ఇచ్చి ఉంటే మరింత వేగంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందేదన్నారు. శివారు మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేయడం రాజ్యాంగంలోని 73,74 సవరణల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణను అర్థవంతమైన ప్రజా సంప్రదింపులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగల్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావ్, షేక్ ఆరిఫ్, భానుచందర్, అశ్ఫక్అలీ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులతో నవవధువు ఆత్మహత్య

**ఉప్పల్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** వరకట్నం వేధింపులతో నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మాధవరెడ్డి కథనం ప్రకారం...భువనగిరి మండలం, తిరుమలగిరికి చెందిన శ్రీహరి రెండో కుమార్తె శ్వేతశ్రీ(28)ని జనగామ జిల్లా దేవరుప్పలకు చెందిన దామెర శ్రీనివాస్(30)కి ఇచ్చి గత జూన్ నెల లో వివాహం జరిపించారు. శ్రీనివాస్ పార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, శ్వేతశ్రీ గృహిణిగా ఉంటుంది. అయితే పెళ్లి అనంతరం భార్యభర్తలు రామంతాపూర్ ఆర్టీసీ కాలనీకి వచ్చి నివాసం ఉంటున్నారు. పెళ్లి సమ యంలో రూ.25 లక్షల కట్నం, ఇతర వస్తువులు ఇచ్చినట్లు తెలిపారు.

కాగా కొద్ది రోజులుగా అదనంగా కట్నం తీసుకుని రావాలని వేధించడం తోపాటు, శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. దీంతో ఆమె తండ్రి శ్రీహరి తిరిగి డబ్బులు పంపిస్తానని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈనెల 10వ తేదిన భర్త డ్యూటికి వెళ్లిన తర్వాత సాయంత్రం అక్క, తండ్రికి ఫోన్ చేసి భర్త వేధిస్తున్నాడని బాధపడిందని తెలిపారు. రాత్రి 7.30 గంటల సమయంలో భర్త డ్యూటీ నుంచి ఇంటికి రాగా ఇంట్లో హాల్‌లో చీరతో ఉరివేసుకుని వేలాడుతుండగా వెంటనే గమ నించి సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. అధనపు కట్నం కోసం వేధించడం వల్లే మృతి చెందినట్లు తండ్రి శ్రీహరి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని ఆటో ఢీకొని వృద్ధుడు మృతి

**ఉప్పల్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** గుర్తు తెలియని ఆటో ఢీకొని ఒక వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. ఎస్ఐ మాధవరెడ్డి కథనం ప్రకారం...నగరంలోని నారాయణగూడ లో నివసించే వెల్పుల నరసింహ (65) తన సోదరి తేజావతితో కలిసి బుధవారం రాత్రి 9.30 గంటలకు ఉప్పల్ ఎన్ఎస్ఎల్ ఆఫీసు భవనం వద్దకు వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని ఆటో ఢీకొట్టినట్లు తెలిపారు. ఉప్పల్ నుంచి రామంతాపూర్ వైపు వస్తున్న ఆటో ఢీకొట్టిందని, వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 12 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


సింగప్పగూడ గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఇటికపల్లి రవి

## ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా

**-సింగప్పగూడ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా - సర్పంచ్ ఇటికపల్లి రవి**

**చేవెళ్ల, డిసెంబరు 11, ప్రభాత వార్త:** సింగప్పగూడ సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఇటికపల్లి రవి అన్నారు. గురువవారం సింగప్పగూడ గ్రామంలోని వార్డులల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సింగప్పగూడ సర్పంచ్ అభ్యర్థి ఇటికపల్లి రవి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కాలనీల్లో మౌళిక వసతులను, త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తామన్నారు. న్యాలట గ్రామ చౌరస్తా నుండి సింగప్పగూడ గ్రామం వరకు బిటి రోడ్డును వెపిస్తామన్నారు. ప్రతి కాలనీల్లో నాణ్యతతో కూడిన సిసి రోడ్లు నిర్మాణం చేపిస్తామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రతి ఒక్కరిక అందుబాటులో ఉంటానన్నారు. గ్రామంలోని అర్హులైన నిరుపేదలందరికి వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివ శంకర్‌రెడ్డి, సంజీవరెడ్డి, బానుచరందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహరెడ్డి ,న్యాయవ్యాది మెండివాగు వెంకటేష్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**..ఇద్దరికి గాయాలు**

**కొడంగల్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని చిన్ననందిగామ శివారులో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..చిన్ననందిగామ గ్రామానికి చెందిన టేకుల్‌కోడ్ అనంద్(27), భరత్‌కుమార్‌లు హైద్రాబాద్‌లో మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం ఎన్నికల సమయం కావడంతో హైద్రాబాద్ నుండి స్వంత గ్రామం చిన్ననందిగామకు వచ్చారు. ఓటు వేసిన అనంతరం చిన్ననందిగామ నుండి బైక్‌పై ఆనంద్, భరత్‌కుమార్‌లతో పాటు నర్సిములు గేటు దగ్గరికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. దీంతో అనంద్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. భరత్ కుమార్, నర్సిములుకు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తీసుకెళ్ళాలని వైద్యులు సూచించారు.

## విద్యుత్ సిబ్బందికి భద్రత పరికరాలు పంపిణీ

**చార్మినార్, డిసెంబరు 11 ప్రభాతవార్త :**

క్షేత్ర స్థాయిలోనే వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను విద్యుత్ అధికారులు పరిష్కరించాలని టిజిఎస్‌పిడిసిఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివాజీ తెలిపారు. పాతబస్తీ హుస్సేనీఆలం విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఆనంద్‌బస్తీలో గురువారం జరిగిన బస్తీబాటలో ఆయన పాల్గొన్నారు. విద్యుత్ సిబ్బందికి భద్రత కోసం సెఫ్టీ టూల్ కిట్స్, 20 ఫీట్స్ టెలిస్కోఫిక్ లేడర్లు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీబాట కార్యక్రమంలో విద్యుత్‌కు సబంధించిన సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కాగా బస్తీబాట సందర్భంగా ఆనందబస్తీలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయటంతోపాటు ఏబి కేబుళ్లు అమర్చి, లోడ్ బైఫిరికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ ఎస్ఈ శ్రీనివాస్, టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డివిజినల్ ఇంజనీరు ఎం.శ్రీధర్, చార్మినార్ ఏడిఈ సయ్యద్ మక్సూద్, సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్, హుస్సేనీఆలం ఏఈ రాములతో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**జీడిమెట్ల, డిసెంబరు 11, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో ఐటీ శాఖ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యొక్క సమస్యలు, కొత్తగా ఏర్పాటైనా డివిజన్‌లపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పసుమర్తి కృష్ణమూర్తి శతజయంత్యోత్సవాలు

**నాంపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** తెలుగుజాతి వారసత్వ శాస్త్రీయ సంప్రదాయ నృత్యం కూచిపూడి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి నొక్కివక్కాణించారు. ఎందరో మహనీయులలో వెండితెర ద్వారా తెలుగునాట ప్రజలకు వారసత్వ సంపదైన కూచిపూడి సంప్రదాయ నృత్యాన్ని పరిచితం చేసిన పసుమర్తి కృష్ణమూర్తి శత జయంతి ఉత్సవాలు బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో మధ్యాహ్నం నుండి రాత్రి వరకు వైభవంగా నిర్వహించడం హర్షదాయకమని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అన్నారు. కూచిపూడి ఫౌండేషన్, స్థానిక కూచిపూడి గురువులతో కలిసి ప్రముఖ చలనచిత్ర నృత్య దర్శకుడు పసుమర్తి కృష్ణమూర్తి శతవర్ష వేడుకలను పురస్కరించుకొని టీమ్ కూచిపూడిపేరిట అట్టహాసంగా నిర్వహించారు. 14మంది కూచిపూడి గురువుల ఆధ్వర్యంలో పెద్దయెత్తున జరిగిన ఈ కార్యక్రమంలో 80మంది నర్తకీమణులు కృష్ణమూర్తి చలనచిత్రాలలో నృత్యీకరించిన నృత్యాలను ముగ్ధమనోహరంగా ప్రదర్శించారు. ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కృష్ణమూర్తి తనయుడు పసుమర్తి ఉదయభాస్కర్‌ను, కార్యక్రమానికి సలహాదారుగా వ్యవహరించిన పసుమర్తి రామలింగశాస్త్రిని అభినందించారు.

## పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**చార్మినార్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ ఇంఛార్జి బోయ నరేష్ అన్నారు. శివాజీనగర్‌లో జరిగిన బస్తీబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శివాజీనగర్ పేజ్ మూడులో విద్యుత్ కేబుళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు

## జూబ్లీహిల్స్‌లో వ్యభిచార కేంద్రంపై దాడి

**జూబ్లీహిల్స్, డిసెంబరు 11, ప్రభాతవార్త :** ఒక ఇంటి రెండో అంత స్తులో కొనసాగుతున్న వ్యభిచార గృహంపై జూబ్లీహిల్స్ పోలీసులు దాడి చేశారు. దాడిలో భాగంగా నిర్వాహకురాలిని విటుడిని అరెస్ట్ చేయగా ఇద్దరు యువతులను రక్షించారు. జూబ్లీహిల్స్ డిఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. వెంకటగిరి ప్రాంతంలోని ఒక ఇంటి రెండో అంతస్థులో వ్యభి చారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. ఆ ఇంటిపై పోలీసులు దాడిచేయగా పశ్చిమబంగకు చెందిన ఒక యువతితోపాటు తూర్పు గోదా వరి జిల్లాకు చెందిన మరో యువతిని గుర్తించి రక్షించారు. ఈ వ్యభిచారం కేంద్రాన్ని నిర్వహిస్తున్న కాపు లక్ష్మి, విటుడు ముద్దాని జయంత్‌పై కేసు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విటులను ఆకర్షించి ఈ వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ప్రశాంతంగా పోలింగ్


హస్నాబాద్‌లో పోలింగ్ కేంద్రంలో అధికారితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ



చిట్లపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్



రుద్రారంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


అన్నారంలో ఇందిరమ్మ చీరలతో ఓటువేసేందుకు వెళ్తున్న మహిళలు


అంగడిరైచూర్‌లో ఓటు వేసేందుకు స్ట్రేచర్‌పై వస్తున్న వృద్ధురాలు

..కొడంగల్ మండలంలో ప్రశాంతంగా పోలింగ్
..83.24 శాతం పోలింగ్ నమోదు
..ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
..లక్ష్మీపల్లిలో అత్యధికం93శాతం,రావులపల్లిలో అత్యల్పం 76.09
..సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ స్నేహ మెహ్రా

**కొడంగల్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం కొడంగల్ మండలంలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1గంట వరకు కొనసాగింది. ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల ఎదుట బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9గంటల వరకు 20.19 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా 11గంటల వరకు 52.19 పోలింగ్ శాతం నమోదైంది. అలాగే పోలింగ్ ప్రక్రియ ముగిసే సమయానికి 1గంటల వరకు కొడంగల్ మండలంలో 83.24 పోలింగ్ శాతం నమోదైనట్లు ఎంపిడిఒ ఉషశ్రీ తెలిపారు. మండలంలో 30732 ఓటర్లకు గాను 25,583 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మండలంలో అత్యధికంగా లక్ష్మీపల్లి గ్రామంలో 93శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా రావులపల్లి గ్రామంలో 76.09శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కొడంగల్ ఎస్సై జివి. సత్యనారాయణ మండలంలోని పలు పోలింగ్న కేంద్రాలను పరిశీలించారు. ఇదిలావుండగా మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లకు ధృవపత్రాలు చూపాలని ఎన్నికల అధికారి చెప్పడంతో కొద్దిసేపు అక్కడ అధికారులతో తీవ్ర వాగ్వివాదం చెలరేగి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మండలంలోని అన్నారం గ్రామంలో పలువురు మహిళలు ఇందిరమ్మ చీరలతో ఓటు వేసేందుకు రావడంతో పలువురు ఆసక్తిగా గమనించారు. ఇదిలావుండగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మండల పరిధిలోని చిట్లపల్లి, సంగాయపల్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తహశీల్దార్ రాంబాబుతో కలిసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా**

కొడంగల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ పరిశీలించారు. గురువారం కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించబడిన హస్నాబాద్, పర్సాపూర్ గ్రామాల్లో జిల్లా ఎఎస్పీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం అక్కడే ఉన్న పోలింగ్ బూత్ లెవల్ అధికారులతో, పరిగి డిఎస్పిలతో జిల్లా ఎస్పి మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.

## ప్రశాంతంగా తాండూరు పంచాయతీ ఎన్నికలు

**-- నియోజకవర్గంలో 79.57శాతం పోలింగ్**
**-- ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ భాష**

**తాండూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో సుమారు 79.57శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మధ్యాహ్నం 2గంటల నుండి కౌంటింగ్ ప్రారంభించారు. ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అధికారి, పరిశీలకురాలు షేక్ యాస్మిన్ భాష పరిశీలించారు. పెద్దేముల్ మండలంతోపాటు తాండూరు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిపై ఆరాతీశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటను చోటు చేసుకోకుండా జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్యలు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మధ్యాహ్నం నుంచి కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా కొనసాగింది. నియోజకవర్గంలోని తాండూరు మండలంలో 77. 70శాతం, బషీరాబాద్‌లో 77.45శాతం, యాలాల మండలంలో 80.49శాతం, బషీరాబాద్ మండలంలో 82. 64శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెళ్లడించారు.

## చెదురుమదురు సంఘటనలు మినహా అంతా ప్రశాంతం

**-ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యేలు**
**-షాద్‌నగర్ అసెంబ్లీ పరిధిలో 88.99 శాతం, శంషాబాద్‌లో 86.67శాతం నమోదు**

**రంగారెడ్డి అర్బన్, షాద్‌నగర్, డిసెంబరు11, ప్రభాతవార్త:** షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు శంషాబాద్ మండలంలో గురువారం జరిగిన మొదటి విడుత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 174 గ్రామపంచాయతీలలో 6 పంచాయతీలు ఏకగ్రీవం కాగా 168 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకు ఆర్భాటంగా ప్రారంభమైన ఎన్నికలు క్రమక్రమంగా జన సందోహంతో కనిపించాయి. ఒంటిగంటకు ఎన్నికల ప్రక్రియ పూర్తికాగా 88.99 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం కాస్త తక్కువగా కనిపించిన జనం 9 గంటల తర్వాత ఒక్క సారిగా పెరిగారు. మండలాల వారీగా అన్నిచోట్ల సందడి కనిపించింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ప్రతాపరెడ్డి, బక్కని నర్సింలు, అంజయ్య యాదవులు తమ తమ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లింగారెడ్డి గూడా, మొగలిగిద్ద, కొందుర్గు మండలం రంగాపూర్ తదితర గ్రామాలను సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. కొత్తూరు మండలంలో 91.27 శాతం పోలింగ్ నమోదయ్యింది. నందిగామ మండలంలో 88.87 శాతం, కొందుర్గు మండలంలో 88.61శాతం, చౌదరిగుడ మండలంలో 87.49 శాతం, కేశంపేట మండలంలో 88.82 శాతం, ఫరూక్ నగర్ మండలంలో 88.66 శాతం పోలింగ్ నమోదైనట్లు స్థానిక ఆర్డిఓ ఎస్ఆర్ సరిత తెలిపారు. అసెంబ్లీలో పురుషులు 88,980 ఓటర్లు, మహిళలు 89,786 మంది ఓటర్లు శంషాబాద్ మండలంలో 28934 మందిలోతమ ఓటు హక్కును పల్లెల్లో వినియోగించుకున్నారు. మొత్తం 1,87580 ఓట్లు నమోదు అయ్యాయి. ఎన్నికలకు సంబంధించి అక్కడక్కడ చదుర్‌మదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయగా, పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఎక్కడ చూసినా గ్రామీణ ప్రాంతాలలో జనం హడావిడి కనిపించడం విశేషం. అదేవిధంగా పలు పోలింగ్ కేంద్రాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించారు. మహిళలు పెద్ద ఎత్తున భారులు తీరి తమ ఓటు హక్కును వినియోగిచుకున్నారు. వృదులను పోలీస్ సిబ్బంది కేంద్రాల వద్దకు తీసుకేలారు. అభ్యర్థులు వృద్దులను కారు, ఆటోలలో కేంద్రాల వద్దకు తీసుకొచారు. దీంతో 7మండలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## తొలిదశ పోలింగ్ ప్రశాంతం..

**-ఫలితాలు వెల్లడించడంలో అధికారుల తాత్సారం..**
**-రాత్రి 8 గంటలు గడిచిన పూర్తి కానీ సర్పంచ్, వార్డు మెంబర్‌ల ఫలితాలు**

**వికారాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త ః** తొలి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలోని కొడంగల్, తాండూరు నియోజకవర్గాల్లోని 8 మండలాల్లోని 262 గ్రామ పంచాయితీలు ఉండగా, వాటిలో 37 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 225 గ్రామ పంచాయితీలకు, 1,932 వార్డులకు గురువారం ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్న భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. రాత్రి 8 గంటల వరకు సైతం ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండటంతో గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులు ఎదురు చూడాల్సి వచ్చింది. రాత్రి 8 గంటల గడిచిన మరో 20 శాతం వరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగడంపై ఎన్నికల అధికారుల తీరుపై అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం 9 గంటల వరకు 20.19 శాతం పోలింగ్ నమోదు కాగా, 11 గంటలకు 52.19 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు 73.82 శాతం నమోదైంది. 8 మండలాల్లోని 225 గ్రామ పంచాయితీలలో 2,66,252 ఓటర్లు ఉండగా, 2,16,212 ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81.21 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ సరళి, ఎన్నికల కౌటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్, ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలు నుంచి పరిశీలించారు.


పోలింగ్ కేంద్రంలో ఓటర్ చిట్టిలను పరిశీలిస్తున్న అధికారులు


ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అధికారి


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్, ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష

## ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

**కొందుర్గు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** మండల పరిధిలో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో ఓట్లు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు ఉదయం మే చేరుకొని క్యూ నిలబడ్డారు. ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఇలాంటి లోపాలు జరగలేదు. ముందు జాగ్రత్తగా చర్యగా మండల కేంద్రంలో ఏసిపి సోమనారాయణ సింగ్ ఆధ్వర్యంలో పూర్తి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. మండలంలో మొత్తము 88 పోలింగ్ నమోదైనట్లు ఎంపిడిఓ లక్ష్మి ్మ అనురాధ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు పలితాలను అధికారులు వెల్లడించారు.

**కొందుర్గు నూతన సర్పంచులు వీరే**

కొందుర్గు సర్పంచ్ గా చౌడపురం ప్రభాకర్, మహదేవ్ పూర్ సర్పంచ్ గా బోడంపాటి అనుష రెడ్డి, విశ్వనాధ్పూర్ సర్పంచ్ గా సుండు శ్రీలత, గంగన్నగూడెం సర్పంచ్ గా తుప్పగూడెం విక్రం రెడ్డి, లాలపేట్ సర్పంచ్ గా చర్లగూడెం శారద పులుసుమామిడి సర్పంచిగా చేగూరి అమర్నాథ్ రెడ్డి, శ్రీరంగాపూర్ సర్పంచ్ గా బేగరి రమేష్, పర్వతాపూర్ సర్పంచ్ గా బోయ అశోక్, వెంకిర్యాల సర్పంచ్ గా మోతుకూరి యాదమ్మ, తంగళ్ళపల్లి సర్పంచిగా బాయి యికాడి చందన, ఆగిరాయల సర్పంచ్ గా ఎర్రటి శేఖర్ రెడ్డి, ఉమ్మెంత్యాల సర్పంచిగా కమ్మదనం జ్యోతి, ఉత్తరాస్పల్లి సర్పంచ్ గా పుర్ర గీత, ముట్పూర్ సర్పంచ్ గా కనకమామిడి అంజయ్య, రేగడి చిలుక మరి సర్పంచ్ గా ఎన్నబోతుల శ్వేత, టేకులపల్లి సర్పంచ్ గా పత్తి శ్రీశైలం, చిన్న ఎల్కిచర్ల సర్పంచ్ గా మరాటి రాజకుమార్, భైరంపల్లి సర్పంచ్ గా పెద్దింటి జంగమ్మ, అయోధ్య పూర్ తండా సర్పంచ్ గా జెరుపుల గోపాల్ నాయక్ లు గెలుపొందినట్లు పోలింగ్ అధికారులు తెలిపారు. అనంతరం నూతన సర్పంచులకు ఎన్నిక ధ్రువపత్రంలను అధికారులు సంబంధిత అధికారులు అందజేశారు. ఇంకా చెరుకుపల్లి సర్పంచిగా మల్లని యాదయ్య, లక్ష్మీ ్మదేవి పల్లి సర్పంచ్ గా మంచాల అనూష, పాత ఆగిరాల సర్పంచ్ గా నాగం యాదమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో వార్డు సభ్యులు సమావేశమై ఉప సర్పంచ్లను ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు.

# పట్టాభూమిని ఆక్రమించి పార్కు చేసి అక్రమం

**-అధికారులు, వెంచర్ నిర్వహకుల కుమ్మక్కు**
**-హైడ్రా కూల్చీవేతపై యాజమాని ఆవేదన**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సాయిప్రగతి అసోసియేషన్ ఎన్‌క్లేవ్ వెంచర్‌లోని తన పట్టాభూమని వెంచర్ యాజమాని ఆక్రమించి పార్కు చేశారని సికింద్రాబాద్‌కు చెందిన భూమి యాజమాని నందకుమార్‌గైక్వాడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ ప్రహారిగోడను హైడ్రా అధికారులు కూల్చీవేయడంపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఘట్‌కేసర్‌కు చెందిన డి. శివారెడ్డి నుంచి సర్వేనంబర్లు 68/1/ఇ/1/2లోని 2 ఎకరాల 1 గుంటలో భూమిలో 2010 సంవత్సరంలో అరెకరం (20 గుంటలు) భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2019 సంవత్సరంలో శివారెడ్డి నుంచి ఒక ఎకరం 17 గుంటల భూమిని సాయిప్రగతి అసోసియేన్ రియల్‌ఎస్టేట్ సంస్థ కొనుగోలు చేసి అందులో వెంచర్ చేశారని కొంతకాలం గడిచిన తర్వాత తన భూమిని వెంచర్ యాజమాన్యం ఆక్రమించి అందులో పార్కు ఏర్పాటు చేశారని తెలిపారు. తన భూమి కబ్జా చేశారని మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో పలుసార్లు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సర్వే చేయించి పార్కు ఏర్పాటు చేసిన స్థలం తమదే అని అధికారులు తేల్చడంతో తన 20 గుంటల భూమి చుట్టూ ప్రహారిగోడ నిర్మాణం చేసినట్లు తెలిపారు. నిరాధారమైన ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు హైడ్రా అధికారులను తప్పుదారి పట్టించి తనకు ఏలాంటి నోటీసు ఇవ్వకుండానే కూల్చీవేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడా పెట్టి కొంత భూమిని కొనుగోలు చేస్తే పలుకుబడా ఉన్న కొంతమంది నాయకుల అండదండలతో తన భూమిని ఆక్రమించి మున్సిపల్ అధికారులతో వెంచర్ నిర్వహకులు కుమ్మక్కై ప్రహారిగోడను కూల్చారని అనుమానం వ్యక్తం చేశారు. శివారెడ్డి వద్ద నుంచి భూమి కొనుగోలు చేయగా వెంచర్ నిర్వహకులు మధ్యవర్తితో తన 20 గుంటల స్థలాన్ని అమ్మాలంటూ చాలాసార్లు ప్రలోభాలకు గురి చేశారని తెలిపారు. వెంచర్ నిర్వహకులు తనతో మాట్లాడిన వీడియోలు కూడా ఉన్నాయని నందకుమార్‌గైక్వాడ్ పేర్కొన్నారు.


పత్రాలు
చూపుతున్న
భూమి యూజమాని
నందకుమార్
గైక్వాడ్



## డీ లిమిటేషన్ అంతా గందరగోళం : ఎమ్మెల్యే

**అడ్డగుట్ట, డిసెంబరు 11 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి డివిజన్ల డీ లిమిటేషన్లు అంతా గందరగోళంగా ఉందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం మారేడ్‌పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై డివిజనల డీ లిమిటేషన్లపై చర్చించారు. సనత్ నగర్ డివిజన్‌లో ప్రస్తుతం 6 డివిజన్లు ఉండగా డీలిమిటేషన్‌తో అదనం గా పద్మారావునగర్, బి.కె.గూడ, ఎస్ఆర్‌నగర్, డివిజన్లు ఏర్పాటు అవు తున్నాయన్నారు. అయితే ఇందులోని కొన్ని డివిజన్లలో ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. ఈ అభ్యంతరాలపై ఫిర్యాదుచేయడానికి ఈ నెల 16వ తేదీలోపల జిహెచ్ఎంసి కమిషనర్‌కు తెలియజేయాలన్నారు. ఆయా డివిజన్ల అభ్యంతరాలపై ఈ నెల 14వ తేదీన మారేడ్‌పల్లిలోని తలసాని క్యాంప్ కార్యాలయంలో తెలియజేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మారావునగర్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్ రాజు, యేసూరి మహేశ్, లక్ష్మీపతి, ప్రేమ్, శేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, సురేశ్, రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల్ డివిజన్ పేరు మార్పుపై అభ్యంతరం

**అల్వాల్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** అల్వాల్ డివిజన్ పేరు మార్పు పై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువా రం ఆమె సర్కిల్ డిఎంసికి అభ్యంతర పత్రం అందచేశారు. అల్వాల్ పేరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దానిని తొలగించడం అన్యాయమని శాంతి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లో కొత్త ప్రాంతాలు చేర్పులు, తీసివేతలకు సహజమని పేర్కొన్న ఆమె అల్వాల్ ఉనికినే ప్రశ్నార్థం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్వాల్ డివిజన్‌ను దేవుని అల్వాల్‌గా మారుస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## నిరుద్యోగ జాబ్ మేళాకు విశేష స్పందన

**ముషీరాబాద్, డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రముఖ సంఘ సేవకులు టి.దినకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ జాబ్‌మేళాకు వేలాది మంది నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన వచ్చింది. గురువారం ముషీరాబాద్‌లోని హెరిటేజ్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఈ మేళాలో 195 కంపెనీలు పాల్గొనగా, 5,200 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 2,010 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందచేశారు. అనంతరం దినకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల లక్షలాదిమంది చదువుకున్న యువత ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఐటీ కంపెనీలు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇతర ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, ఈ జాబ్ మేళా ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దినకర్‌రెడ్డి టీం పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెరిగిన ఆదరణ

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 11, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పార్టీ గెలుపు, గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివి జన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై నైసర్గిక స్వరూపాన్ని మార్పుపై అయన కూకట్‌పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్ లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ మహిళా విభాగం నాయకురాళ్లతోకలిసి సమావేశం నిర్వహిం చారు. ఆయా డివిజన్లో పార్టీ నాయకుల అభిప్రా యాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివి జన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లో ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు మేలు జరిగేలా విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుందని చెప్పారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారం భించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ మహిళా అధ్యక్షు రాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాం గ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బండి రమేష్

## ఆలయ నిర్మాణానికి విరాళం

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి వివేకానందనగర్ అయ్యప్పస్వామి దేవస్థానంలో నిర్మాణం జరుగుతున్న శ్రీకాశీ విశ్వేశ్వర సహిత శ్రీఅన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి మన హాస్పిటల్ డైరెక్టర్ రామకృష్ణరెడ్డి రూ. 2 లక్షలు విరాళంగా చెక్కును ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావుకి గురువారం అందజేశారు. ఈ సందర్భం గా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి రామకృష్ణ రెడ్డి చేసిన ఈ మానవతా సేవ ప్రశంసనీయమన్నారు. అలాగే రామకృష్ణ రెడ్డి కుటుంబంపై ఈశ్వరుని కృప ఉండాలని ఆశీర్వదించారు.


విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

# అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలు మృతి

**ఉప్పల్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** అనుమానాస్పదస్థితిలో ఒక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో నివసించే బొమ్మిడి సబిత(50) ముగ్గురు పిల్లలతో కలిసి కూరగాయల వ్యాపారం చేస్తూ ఇక్కడే నివాసం ఉంటుందని తెలిపారు. అయితే కొద్ది రోజుల క్రితం ఇంటి దగ్గరలో కింద పడిపోవడంతో మోకాళ్లకు, నడుముకు గాయాలైనట్లు తెలిపారు. కాగా ఈనెల 10వ తేదిన ఇంట్లో అందరూ కలిసి నిద్రపోయారు. ఉదయం ఆమెను లేపేందుకు ప్రయత్నించగా లేవక పోవడంతో 108కు సమాచారం అందించినట్లు తెలిపారు. అప్పటికే వచ్చి చూడగా చనిపోయినట్లు తెలిపారు. తల్లి మృతిపై అనుమానం ఉందని కుమార్తె శిరీష ఇచ్చిన ఫిర్యాదు చేసింది. క్షుద్రపూజలు చేస్తారనే అనుమానంతో గతంలో కొందరు వీరి ఇంటిపై రాళ్ల దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం కూడా కొందరు వ్యక్తులు వీరి ఇంటిపై దాడి చేసి కొట్టినట్లు సమాచారం. పోలీసులు పలు కోణాలలో విచారణ చేస్తున్నారు.